క్లుప్తంగా

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



డ్రా తీస్తున్న ఇన్‌చార్జ్ డీఎం బి.పాల్

దేవరకొండ : ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఇన్‌చార్జ్ డీఎం పాల్ అన్నారు. దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో డీలక్స్ బస్సుల్లో మహిళా ప్రయాణికులకు ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్‌లను ఓపెన్ చేసి డ్రా పద్ధతిన ముగ్గురు మహిళా ప్రయాణికులను ఎంపిక చేశారు. డ్రాలో గెలుపొందిన మహిళా ప్రయాణికులకు విశ్వేశ్వర క్లాత్ మర్చంట్ వారి సహకారంతో బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎం పడాల సైదులు, ఆర్టీసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

వేములపల్లి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెంల శ్రీకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో యువజన సర్వే నిర్వహించారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పతాని శ్రీను, గౌతమ్, నాగరాజు, సర్వయ్య, లక్కి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లోనూ ప్రజావాణి

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లోనూ..ఇక నుండి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గురువారం ప్రతి వార్డులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి వార్డు అధికారి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఎక్కడైతే వార్డు అధికారి ఒకటి కంటే ఎక్కువ వార్డులు చూస్తున్నారో అక్కడ ఇతర ఉద్యోగులను నియమించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి గురవారం వార్డుల్లో నిర్వహించే ప్రజావాణిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

'రైతు భరోసా' పై అభిప్రాయ సేకరణ

చందంపేట : మండలంలోని తిమ్మాపురం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు భరోసాపై మంగళవారం రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రైతు బంధుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. పది ఎకరాల వరకు రైతు బంధు అందిస్తే రైతులకు లబ్ధి చేకూరుతుందని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏడీఏ శ్రీలక్ష్మి, డీసీఓ కిరణ్‌కుమార్, ఏఓ లక్పతి, ఏఈఓ ప్రవీణ్ పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు ఘన స్వాగతం



మంత్రి సీతక్కను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

డిండి : హైదరాబాద్ నుండి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్తున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ నాయకులు ఆమెకు శాలువా కప్పి సన్మానించారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జీపీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు వేతనాలను పెంచాలని కోరుతూ ఆ సంఘం మండలాధ్యక్షుడు జవహర్ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఆమె వెంట అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఆ పార్టీ ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు భీముడునాయక్, శ్రీని వాస్‌గౌడ్, దినేష్, మల్లేష్, ఖాదర్, ఉమర్, ఖయ్యూం, వేణు, అజయ్ తదితరులు ఉన్నారు.

పారదర్శక పాలన అందించడమే లక్ష్యం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పారదర్శకమైన పాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో విద్య, వైద్యం, విద్యుత్, తాగునీటిపై అధికారులు తప్పకుండా దృష్టిసారించాలని సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఆయా శాఖల అధికారులు పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొంటానని ఆయన తెలిపారు. అనంతరం మండల జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ సదర్శన్‌రెడ్డి, తహసీల్దార్ సంతోష్ కిరణ్, జెడ్పీటీసీ అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ సుభాష్‌గౌడ్, ఆలంపల్లి నర్సింహ, పల్లా నరసింహరెడ్డి, వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చింతపల్లి : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదవీ కాలం ముగిసిన ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను ఆయన శాలువా, పూలామలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య, నాగభూషణం, వెంకటయ్యగౌడ్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట : దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మంగళవారం చందంపేట ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో పురోగతిలో ఉన్న ఎత్తిపోతల పథకాలు పూర్తయితే ఈ ప్రాంతంలో తాగు, సాగునీటి ఇబ్బందులు పరిష్కారం అవుతాయని అన్నారు. ఎస్సెల్బీసి పూర్తికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పదవీ కాలం ముగిసిన ఎంపీపీ, జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీ, జెడ్పీటీసీ బుజ్జిలచ్చిరాంనాయక్, వైస్ ఎంపీపీ జాలెప్రేమలత, పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, ఎంపీడీఓ లక్ష్మి, తహశీల్దార్ శ్రీనివాస్, సిరాజ్‌ఖాన్, కోఆప్షన్ సాధిక్, ఎంఈవో సామ్యనాయక్, ఏఓ లక్పతి తదితరులు పాల్గొన్నారు.



చందంపేట : జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కార్మికులు నిజాయితీగా పనిచేస్తే అండగా ఉంటా

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు నిజాయితీగా పనిచేస్తే తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భరోసానిచ్చారు. మంగళవారం ప్రజలు ఫిర్యాదుల మేరకు రాంనగర్ డంపింగ్ యార్డును ఆయన సందర్శించారు. అనంతరం చెత్త సేకరించే వాహనాల రిజిస్టర్లు, వాహనాల వివరాలు, ఎన్ని ట్రిప్పులు తీరుగుతున్నాయనే విషయాన్ని కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డంపింగ్ యార్డును కలియతిరిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డులో చెత్తకు సంబంధించిన వివరాలు పూర్తి స్థాయిలో రిజిస్టర్లలో ఉండాలని, వాహనాల రీడింగ్ కూడా తప్పని సరిగా రాసుకోవాలన్నారు. మీరు ఉద్యోగం చేసేది నాయకుల కోసం కాదని, నాయకులకు మీరు బయపడాల్సిన అవసరం లేదని, మీరు సక్రమంగా పని చేసుకోవాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. డంపింగ్ యార్డులో మొత్తం చెత్తతో నిండిపోయిందని, కనీసం వాహనాలు చివరి వరకు వెళ్లే విధంగా కూడా దారి లేకపోవడం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌కు ఫోన్ చేసి డంపింగ్ యార్డులో డోజరు ద్వారా చెత్త అంతా ఒకే దగ్గరికి నెట్టి సాయంత్రం వరకు దారి చేయాలని సూచించారు.



డంపింగ్ యార్డులో కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

పదవిలో లేకున్నా ప్రజల కోసం పనిచేయాలి

పదవిలో ఉన్నా లేకున్నా ప్రతి నాయకుడు ప్రజల అభివృద్ధి కోసం పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పదవికాలం ముగిసిన దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజతోపాటు ఎంపీటీసీలను, అదేవిధంగా మిర్యాలగూడ మండలం ఐలాపురం ఎంపీటీసీ ధర్మానాయక్‌ను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉన్నత చదువుకు ఆర్థిక సాయం అందించరూ

- నీట్‌లో ఆలిండియా 1085 ర్యాంక్
- గోవాలో సీటు.. వెళ్లడానికి ఆర్థిక ఇబ్బందులు
- దాతల సాయం కోసం ఎదురుచూపులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఆ విద్యార్థి చదువులో సరస్వతి పుత్రుడు... కానీ ఆ సరస్వతి పుత్రుడికి లక్ష్మి దేవి కటక్షం లేకపోవడంతో చదువుకోవడానికి సీటు వచ్చిన ప్రాంతానికి వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. తిరుమలగిరి(సాగర్) మండలం, శీతల్‌తండాకు చెందిన ఇస్లావత్ సైదా, శైలజ దంపతులకు ఒక కూతురు, కుమారుడు ఇస్లావత్ సంతోష్ తల్లిదండ్రుల వద్ద ఉంటూ అక్కడే ఇంటర్ పూర్తి చేశాడు. ఎలాగైన నీట్‌లో సీటు సాధించాలన్నది సంతోష్ ఆశయం. కానీ కోచింగ్ తీసుకోవడానికి లక్షల్లో ఫీజు అవుతుండటంతో ఇంట్లో ఉంటూ ఫోన్‌లోనే ఆన్‌లైన్ క్లాసులు వింటూ పరీక్షకు సన్నద్ధమయ్యాడు. జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కేటగిరిలో ఆలిండియా 1085 ర్యాంక్ సాధించాడు. దీంతో సంతోష్‌కు గోవాలో సీటు వచ్చింది.



తల్లిదండ్రులు సైదా, శైలజతో సంతోష్

అక్కడికి వెళ్లడానికి ప్రయాణ ఖర్చులు, ఫీజు, ల్యాప్‌టాప్, బుక్స్ కొనుగోలు చేయడానికి ఆర్థికంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాడు. సీటు వచ్చినా అక్కడికి వెళ్లి చదువుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతల సాయం కోసం ఎదరుచూస్తున్నాడు. ఎవరైన దాతలు స్పందించి ఆదుకోని లక్ష్యానికి మార్గం చూపాలని అతడి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇస్లావత్ సంతోష్
అకౌంట్ నంబర్ : 43030842374
ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ : SBIN0021245
ఫోన్ పే నంబర్ : 9951071164

విద్యార్థినులను వేములపల్లి హాస్టల్‌కు తరలించొద్దు



వేములపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థినులు, నాయకులు

వేములపల్లి : మాడుగులపల్లి కేజీబీవీ విద్యార్థినులను వేములపల్లి మోడల్ కళాశాల హాస్టల్‌కు తరలించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్‌లు కోరారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వేములపల్లి మోడల్ కళాశాల హాస్టల్‌లో వంద మంది విద్యార్థినుల పరిమితితో అదే కళాశాలలో చదివే వారికి మాత్రమే అవకాశం ఉందని, ఇప్పుడు మాడుగులపల్లి కేజీబీవీ విద్యార్థినులను వేములపల్లి హాస్టల్‌కు తీసుకొచ్చి మరింత ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వెంటనే ఆ ఆలోచనను అధికారులు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, వీరన్న, నుమాన్, అనిల్, మురళీ, ప్రసన్న, గౌస్, సిపాయి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వినతి

దేవరకొండ: ప్రభుత్వం 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించాలని భారతీయ జనతా యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ జటావత్ ప్రకాష్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, రెడ్డి శంకర్, పులిజాల ఆదిత్య, గడ్డం శివ, ఫణి, తదితరులున్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

అడవిదేవులపల్లి : రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మండల తహసీల్దార్ సురేశ్‌కుమార్‌కు బీజేవైఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పెద్దింటి కొండలు, రవీందర్, శంకర్, శివ, మహేశ్, శ్రీను, వెంకన్న, సతీశ్ లింగరాజు తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ : అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో మాలోతు రంగా, రవి, నరేష్, సతీష్, వీరేష్, గణేష్ పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత

కొండమల్లేపల్లి : నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో మంగళవారం కొండమల్లేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్‌కుమార్ మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో నెల్లికంటి గోపి, భూతరాజు లింగం, బోడ కృష్ణ, అంజి, పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్ రామకృష్ణారెడ్డికి బీజేవైఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నేరేళ్ల అజయ్, జిల్లా కార్యదర్శి మేడీ నవీన్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు బిక్షపతి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యాం, పట్టణ ప్రధాన కార్యదర్శి అక్షయ్‌కుమార్, శివశంకర్ తదితరులున్నారు.



దేవరకొండ: తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చింతపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసీల్దార్ అర్షద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేశ్‌యాదవ్ మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు రామకృష్ణ, వెన్నం శేఖర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

అనుమతులు లేని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

దేవరకొండ : దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాల్లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబివిపి నాయకులు యలమల గోపిచంద్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోకుండా కళాశాలలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం బాధాకరమన్నారు.ఎలాంటి వసతులు లేని కమర్షియల్ భవనాల్లో కళాశాలలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అమితేష్, సైదులు,సిద్ధు, పవన్, చరణ్ తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరుతూ కోరుతూ మంగళవారం మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావుకు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంసాని చంద్రశేఖర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో హోంశాఖ మంత్రిగా పనిచేసిన జానారెడ్డి పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడం కోసం తిరుమలగిరి మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములను కొనుగోలు చేసినట్లు తెలిపారు. అప్పట్లో కొన్ని గ్రామాల్లో పట్టాలను పంపిణీ చేసినా, మరికొన్ని గ్రామాల్లో పట్టాలను పంపిణీ చేయకపోవడంతో అర్హులైన పేదలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే పట్టాలను పంపిణీ చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు గోదాల వెవెంకట్‌రెడ్డి, నెమలి శ్రీధర్‌రెడ్డి, కాశిమళ్ల ప్రవీణ్, వంగూరి వెంకన్న ఉన్నారు.



మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలి



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌వీ గార్డెన్‌లో నియోజకవర్గ పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా ప్రజల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పూ వాటిని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ వాటిని నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ సంపదను కొందరి చేతిలో పెట్టి పేద ప్రజలను మరింత ఇబ్బంది పెట్టేందుకు మోడి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను కాపాడుకోవడంతోపాటు ప్రజా సంక్షేమం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిరియం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, పాండు, పరుశురాములు, వినోద్ నాయక్, మంగారెడ్డి, శ్రీను, వరలక్ష్మీ, సీతారాములు, పద్మ, గోవర్ధని, రామ్మూర్తి పాల్గొన్నారు.

పదవికే విరమణ.. ప్రజా సేవకు కాదు

హాలియా : ప్రజాప్రతినిధుల పదవికే విరమణ తప్ప ప్రజా సేవకు కాదని ఎంపీడీఓ సుజాత అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు సేవ చేసేవారు శాశ్వతంగా నిలబడుతారని, నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న జెడ్పీటీసీ ఇరిగి పెద్దులు, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీలను ఎంపీడీఓ సుజాత శాలువాలు, మెమొంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు రాంబాబు యాదవ్, ఎంపీటీసీలు ఉర్లగొండ వెంకటయ్య, రమేష్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎంపీడీఓ సుజాత